జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
గురువారం 10-7-2025 పేజీలు : 7



## ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలను విజయవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- జూలై 7 నుంచి జూలై 18 వరకు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల నిర్వహణ

మిగతా 3లో...



కరీంనగర్ బ్యూరో, జూలై 09, (ప్రజాజ్యోతి)

తెలంగాణ రాజకీయ వేదికపై ప్రస్తుతం చర్చనీయాంశంగా మారిన పేరు డా. వి. నరేందర్ రెడ్డి. విద్యా రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఆయన, రాజకీయ రంగంలో పాదం పెట్టి ఇప్పటికే రెండుసార్లు పోటీ చేసి పరాజయం చవిచూశారు. మొదటగా అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన ఆయన, తరువాత పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ పార్టీ తరపున బరిలోకి దిగినా మరోసారి ఓటమి పాలయ్యారు. కానీ పార్టీపైన ఆయన నమ్మకం మాత్రం తగ్గలేదు. కాంగ్రెస్ పార్టీ తరపున పని చేస్తున్నామని చెప్పే నాయకులు ఎందరో ఉన్నారు. అయితే అందరికీ అవకాశాలు దక్కడం లేదు. నరేందర్ రెడ్డి పరిస్థితి కూడా అలాగే ఉంది. పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవుతూ, అధికారికంగా నియామకం ఏదీ లేకుండా కొనసాగుతున్న ఆయన పరిస్థితి దయనీయంగా ఉంది.అంతేకాదు, పార్టీలో ఉన్న అనేక మంది సీనియర్ నాయకులు ఇప్పటికే దశాబ్దాలుగా విధేయత చూపిస్తూ పని చేస్తున్నారు.

మిగతా 7లో...

# ఒక నిబద్ధతగల నేతకు కాంగ్రెస్‌లో స్థానం దక్కుతుందా?

జాతీయ స్థాయిలో గుర్తింపు - ప్రాంతీయ స్థాయిలో నిర్లక్ష్యం?

డా. వి. నరేందర్ రెడ్డి రాజకీయ ప్రయాణం చర్చనీయాంశం



## 1 కోటి 37 లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

- ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు అందించడమే లక్ష్యం..
- గత పాలకులు ఇల్లు రేషన్ కార్డులు ఇచ్చిన పాపాన పోలేదు..
- పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో నవజాత శిశు కేంద్రం ద్వారా నిరుపేద చిన్నారులకు మెరుగైన వైద్యం..
- ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని దశాల వారిగా అమలు చేస్తాం..
- పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జూలై 9:
పెద్దపల్లి మండలం చీకురాయి, బోజన్నపేట, హనుమంతునిపేట గ్రామాల్లో బుధవారం రోజున సీసీ రోడ్లు,డ్రైనేజీలు మహిళా శక్తి టైలరింగ్ సెంటర్ భవనం శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేసిన తదుపరి పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పట్టాలను అందజేసి ముగ్గులు పోసి భూమి పూజ చేసి పలు అభివృద్ధి పనులను పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ప్రారంభించారు.

మిగతా 2లో...



# రోడ్డు వెడల్పు వద్దే వద్దు... బైపాస్ రోడ్డే ముద్దు

ఫోర్ వే లైన్ సర్వే పనులను అడ్డుకున్న గ్రామస్తులు

సుందరగిరిలో గ్రామస్తుల రాస్తారోకో... పెద్ద ఎత్తున నిలిచిపోయిన వాహనాలు

**చిగురుమామిడి జూలై 09(ప్రజా జ్యోతి):** గ్రామంలో నుండి నాలుగు వరుసల రహదారి నిర్మాణం చేపట్టవద్దని,బైపాస్ మీదుగా ఫోర్ వే లైన్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరిలో కరీంనగర్ టు హుస్నాబాద్ ప్రధాన రహదారిపై బుధవారం గ్రామస్తులు రాస్తారోకో చేపట్టారు.కొత్తపల్లి నుండి హుస్నాబాద్ వరకు నిర్మిస్తున్న నాలుగు లైన్ల రహదారిని గ్రామంలో నుండి వెయ్య వద్దని పెద్ద ఎత్తున ఆందోళన వ్యక్తం చేశారు.

మిగతా 3లో...

## తహశీల్దార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన దేవస్థానం చైర్మన్



**ఇల్లందకుంట,జూలై09( ప్రజాజ్యోతి ):**
ఇల్లందకుంట నూతన తహశీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన దాసరి రాజమల్లు ని గురువారం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కారం చేసి, శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమం లో ఆలయ ఫౌండేషన్ కోర్డినేటర్ గాదె గుణసాగర్, దేవస్థానం ధర్మకర్త గొడిశాల పరమేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉప్పల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రోహిబిషన్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వాహనాల వేలం

**కొనరావుపేట: జూలై.9(ప్రజా జ్యోతి):**
ఈనెల 10న ఉదయం 10 గంటలకు ప్రోహిభిషణ్ మరియు ఎక్సైజ్ అధికారి రాజన్న సిరిసిల్ల సమక్షంలో ప్రోహిభిషణ్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఎల్లారెడ్డిపేట నందు వివిధ కేసుల్లో పట్టుబడిన (7) వాహనాలను బహిరంగ వేలం నిర్వహించబడుతుందని ఆసక్తి గలవారు ప్రోహిభిషణ్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఎల్లారెడ్డిపేట నందు హాజరై వేలంపాటలో పాల్గొనాలని ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ తెలిపారు.

## కార్మికుల సమ్మెకు మద్దతుగా టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు

**జమ్మికుంట, జూలై09( ప్రజాజ్యోతి ):** దేశవ్యాప్తంగా బుధవారం జమ్మికుంట పట్టణంలో జరిగిన జాతీయ కార్మిక సంఘాల సమ్మెకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో సంపూర్ణ మద్దతుగా సమ్మెలో పాల్గొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు సౌడమల్ల యోహాన్, ఏ బూసి. సంపత్ లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన కార్మిక చట్టాలతో కార్మికులకు ఏ విధంగా నష్టం వాటిల్లుతుందో అదేవిధంగా వర్కింగ్ జర్నలిస్టుగా పనిచేస్తున్న జర్నలిస్టులకు కూడా 44 కార్మిక చట్టం ప్రకారం అన్యాయం జరుగుతుందని అన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన చట్టాలను వెనక్కి తీసుకోవాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే జర్నలిస్టులకు ఉన్నటువంటి రైల్వే పాస్ లను రద్దుచేసి ఇప్పటివరకు పునరుద్ధరించలేదని , రైల్వే పాస్ లను వెంటనే ప్రారంభించాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భూపతి. సంతోష్, జిల్లా నాయకులు ఎండి ఖాజా ఖాన్, వలిపిరెడ్డి శ్రీనివాస్,కందుకూరి రాజు, అంబాల శ్రీరామ్, పెద్ది సంతోష్, ఖండెం .వంశీకృష్ణ, బడుగు రవికుమార్, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లందకుంట నూతన తహశీల్దార్ గా రాజమల్లు బాధ్యతల స్వీకరణ



**ఇల్లందకుంట,జూలై09( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట నూతన తహశీల్దార్ గా రాజమల్లు గురువారం బాధ్యతలు స్వీకరించారు. తహశీల్దార్ రాజమల్లు మాట్లాడుతూ... భూభారతి, ఇతర సర్టిఫికెట్లు, వివిధ అవసరాల కోసం వచ్చేవారు నేరుగా తనను కలవొచ్చని చెప్పారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా తనను సంప్రదించాలని సూచించారు. సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు. డిప్యూటీ తహశీల్దార్, ఆర్ఐలు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# 1 కోటి 37 లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

**ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు అందించడమే లక్ష్యం..**

**గత పాలకులు ఇల్లు రేషన్ కార్డులు ఇచ్చిన పాపాన పోలేదు..**

**పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో నవజాత శిశు కేంద్రం ద్వారా నిరుపేద చిన్నారులకు మెరుగైన వైద్యం..**

**ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని దశాల వారిగా అమలు చేస్తాం..**

**పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు**





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జూలై 9:**
పెద్దపల్లి మండలం చీకురాయి, బోజన్నపేట, హనుమంతునిపేట గ్రామాల్లో బుధవారం రోజున సీసీ రోడ్లు,డ్రైనేజీలు మహిళా శక్తి టైలరింగ్ సెంటర్ భవనం శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేసిన తదుపరి పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పట్టాలను అందజేసి ముగ్గులు పోసి భూమి పూజ చేసి పలు అభివృద్ధి పనులను పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ప్రారంభించారు.అనంతరం హనుమంతునిపేట గ్రామంలో ఏర్పాటు చేసిన వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి గ్రామంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించడం కోసం కృషి చేస్తున్నామని అలాగే సంవత్సరం నర కాలంలోనే ఇచ్చిన హామీలను దశల వారీగా నెరవేరుస్తున్నామని ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ లు నిర్మాణలు చెప్పట్టడం జరుగుతుందాని గ్రామాలను అభివృద్ధి చేయడంతో పాటు మౌళిక వసతులు కలిపించే విధంగా ముందుకు పోవడం జరుగుతుందని అన్నారు.. తొమ్మిది రోజుల్లోనే రైతన్నల ఖాతాల్లో 9 వేల కోట్ల రూపాయలను రైతు భరోసా ద్వారా పెట్టుబడి సాయాన్ని అందించామని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో ప్రజలను నమ్మించి మోసం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్న ఖాతాల్లో రైతు భరోసా కింద పెట్టుబడి సాయాన్ని జమ చేసిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా 22 వేల 500 కోట్లతో మొదటి విడతలో 4 లక్షల 50 వేల ఇండ్లు మంజూరు చేసిందని, రాబోయే 3 సంవత్సరాలలో మొత్తం 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలనేది ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. నిరుపేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, రాబోయే 3 సంవత్సరాలలో మరో మూడు విడతలుగా ఇండ్లు ఇస్తామని అన్నారు. రైతన్నలకు 21 వేల కోట్ల రుణమాఫీ ఏకకాలంలో చేశామని తెలిపారు. గత పది సంవత్సరాలు రేషన్ కార్డుల కోసం ఎదురుచూశారు కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందాని అలాగే దేశంలో ఎక్కడా లేనివిధంగా పేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, సన్న వడ్లకు ప్రభుత్వం రూ. 500 బోనస్ అందిస్తుందని, గతం కంటే ఎక్కువగా పెట్టుబడి సహాయం రైతు భరోసా క్రింద రూ. 12000 ఎకరానికి అందిస్తున్నామని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిధి రూ. 10 లక్షలకు పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 లకు గ్యాస్ సిలిండర్, సన్న రకం బియ్యం సరఫరా వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామని హామీ ఇచ్చారు. పెద్దపల్లి జిల్లాకు రూ.38 కోట్లు సన్న వడ్లకు బోనస్ ఇస్తే, కేవలం పెద్దపల్లి నియోజకవర్గ రైతులకు రూ. 31 కోట్లు బోనస్ చెల్లించామని పేర్కొన్నారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు.పెద్దపల్లి ప్రభుత్వ దవాఖానలో నూతనంగా ఏర్పాటు చేసిన నవజాత శిశు కేంద్రం ద్వారా ఇప్పటి వరకు 100 మంది చిన్నారులకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరిగిందని కార్పొరేట్ స్థాయి వైద్యం ప్రభుత్వం ఆసుపత్రి లో అందించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం సన్న వడ్లకు బోనస్ ప్రకటించడంతో సీడ్ కంపెనీలు వరి విత్తనాలు ఉచితంగా ఇవ్వడంతో పాటు ఆ పంట రైతు చేతికొచ్చే వరకు సీడ్ కంపెనీలే ఖర్చులు భరిస్తున్నాయని అంతేకాకుండా గత సంవత్సరము కంటే రెండు వేల రూపాయలు కంపెనీలు పెంచడంతో రైతులకు ఎకరాకు 50 వేల రూపాయలు లాభం వస్తుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి గారు సన్న వడ్లకు బోనస్ పెంచడంతో సీడ్ కంపెనీలు కూడా రైతులకు లాభాలు చేయక తప్పడం లేదు అన్నారు. ఈ వేసంగిలో గుంట ఎండకుండా సాగునీరు అందించడం జరిగిందని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, హౌసింగ్ ఏఈ,మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, మాజీ జడ్పీటీసీ బండారి రామూర్తి, మాజీ ఎంపీపీ సందనవేణి రాజేందర్, మార్కెట్ వైస్ చైర్మన్ కుర్ర మల్ల రెడ్డి,మాజీ కౌన్సిలర్లు నుగ్గిళ్ల మల్లన్న,భూతగడ్డ సంపత్,సయ్యద్ మస్రత్, కడర్ల శ్రీనివాస్, కలవేణి మహేందర్, అర్కూరి సంతోష్,ముత్యాలు నరేష్, కరెంగ్గా రమేష్,అంజన్ రావు, తిరుపతి రావు, గుజ్జుల కుమార్, తిరుపతి గౌడ్, శ్రీనివాస్, కుమార్, సదయ్య, రమేష్, లింగరావు, సుధాకర్ రావు, ఓదెల శ్రీనివాస్, సందీప్, మనోజ్, సంపత్ రావు, సుధాకర్ రావు మరియు మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు లబ్ధిదారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేదలకు వరం

**కొనరావుపేట: జూలై.9(ప్రజా జ్యోతి):**
ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో మండలంలోని మల్కపేట గ్రామానికి చెందిన సాదుపల్లి కళ్యాణ్ కు 60 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా ఆధ్వర్యంలో అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కోసమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన కొనసాగుతుందని తెలిపారు సి ఏం ఆర్ చెక్కుల మంజూరు కి కృషిచేసిన ప్రభుత్వ విప్ కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు కుంట



శ్రీనివాస్ నాయకులు బోయిన దేవరాజు కార్తీక్ పాకాల వినయ్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు వెడల్పు వద్దే వద్దు...బైపాస్ రోడ్డే ముద్దు

## ఫోర్ వే లైన్ సర్వే పనులను అడ్డుకున్న గ్రామస్తులు

### సుందరగిరిలో గ్రామస్తుల రాస్తారోకో... పెద్ద ఎత్తున నిలిచిపోయిన వాహనాలు



**చిగురుమామిడి జూలై 09(ప్రజా జ్యోతి):** గ్రామంలో నుండి నాలుగు వరుసల రహదారి నిర్మాణం చేపట్టవద్దని,బైపాస్ మీదుగా ఫోర్ వే లైన్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరిలో కరీంనగర్ టు హుస్నాబాద్ ప్రధాన రహదారిపై బుధవారం గ్రామస్తులు రాస్తారోకో చేపట్టారు.కొత్తపల్లి నుండి హుస్నాబాద్ వరకు నిర్మిస్తున్న నాలుగు లైన్ల రహదారిని గ్రామంలో నుండి వెయ్య వద్దని పెద్ద ఎత్తున ఆందోళన వ్యక్తం చేశారు.గ్రామస్తులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఇండ్ల వద్దకు వచ్చి సర్వే చేయడం, మార్కింగ్ ఇవ్వడంతో ప్రజలు భయాందోళన గురయ్యారన్నారు.రోడ్డు వెడల్పు వద్దే వద్దు,బైపాస్ రోడ్డే ముద్దు అంటూ నినాదాలు చేశారు.రోడ్డు సెంటర్ నుండి 50ఫీట్లు తీయడంతో చాలామంది పెద్ద ఎత్తున నష్టపోతారని,నాలుగు లైన్ల రహదారి వేస్తే నిర్మాణంలో తమ ఇండ్లు కోల్పోతమని ఆవేదన వ్యక్తం చేశారు.కాయ కష్టం చేసి భూములు అమ్ముకొని లక్షలాది రూపాయలు వెచ్చించి ఇళ్ల స్థలాలు కొనుక్కొని నిర్మించుకున్నామని కన్నీరు మున్నీరయ్యారు.గ్రామ శివారు నుండి బైపాస్ రోడ్డుతో నాలుగు లైన్ల రహదారి వెయ్యాలని అధికారులను, రాష్ట్ర మంత్రిని పలువురు కోరారు.పోలీసులు వచ్చి నచ్చచెప్పిన వినకుండా గ్రామస్తులు నిరసన కొనసాగించడంతో గంటన్నర సేపు వాహనాల రాక పోకలకు తీవ్ర అంతతరాయం కలగడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.తహసిల్దార్,ఆర్డీవో వచ్చి హామీ ఇస్తేనే ఆందోళన విరమిస్తామంటూ రోడ్డుపై నినాదాలు చేస్తూ బైఠాయించారు.సమాచారం తెలుసుకున్న హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,తహసిల్దార్ ముద్దసాని రమేష్,ఎస్సై సాయి కృష్ణ,మాజీసర్పంచ్ శ్రీమూర్తి రమేష్ వచ్చి నచ్చ చెప్పడంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి,బాకం సంపత్,రామోజు కృష్ణమాచారి,తాళ్లపల్లి సంపత్ గౌడ్,బొగ్గుల సంతోష్,కంది శ్రీనివాస్,తాళ్లపల్లి చిన్న చంద్రయ్య,పైడిపల్లి అంజయ్య,కక్కెర్ల వెంకటేష్,మొలుగురి రమేష్,ఎనగందుల రాజు,బొల్లబత్తిని రవీందర్, గందె వెంకటేష్,బుర్ర రాజయ్య, కక్కెర్ల అశోక్, వంతడుపుల బాలయ్య, శ్రీమూర్తి వెంకట ముత్యం,కక్కర్ల రాజయ్య,కందుకూరి శ్రీనివాస్, కక్కెర్ల బాలయ్య,కక్కర్ల శ్రీనివాస్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు. సుందరగిరి గ్రామంలో నుండి ఫోర్ వే లైన్ వేస్తే పెద్ద ఎత్తున ఆందోళనలను చేస్తామని పలువురు గ్రామస్తులు హెచ్చరించారు.

# ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలను విజయవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### జూలై 7 నుంచి జూలై 18 వరకు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల నిర్వహణ



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), జూలై 09:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో నిర్వహించే ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల్లో శివ శక్తి సంఘాల మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కోటి మంది కో మహిళలను కోటీశ్వరులుగా చేయాలని ఆశయాలతో ప్రభుత్వం స శక్తి సంఘాల మహిళల అభ్యున్నతి కోసం వివిధ రకాల సంక్షేమ కార్యక్రమాల్ని ప్రవేశపెట్టిందని అన్నారు. జిల్లాలోని 9 మండలాల్లో స్వశక్తి మహిళ సంఘాల చే తొమ్మిది బస్సులను కొనుగోలు చేసే ఆర్టీసీ కు అద్దె పెట్టడం జరిగిందని, ఇటీవలే మొదటి నెల ప్రతి మండలానికి 70 వేల రూపాయల అద్దె జమ కావడం జరిగిందని అన్నారు. మంథని కాల్వ శ్రీరాంపూర్ మండలాల్లో 2 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణంలో పెట్రోల్ బంక్ ప్రారంభించేందుకు సన్నహాలు చేస్తున్నామని అన్నారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇందిరా మహిళ శక్తి కార్యక్రమాల్లో భాగంగా జూలై 10, 11 తేదీలలో రండమ్మ సంఘంలో చేరుదాం అనే నినాదంతో సంఘంలో లేని వారికి ఆహ్వానించాలని అన్నారు. జూలై 12,13 తేదీలలో తల్లి బిడ్డల ఆరోగ్యం మనందరి బాధ్యత నినాదంతో గ్రామాలలోని గర్భిణీలను, బాలింతలను, దీర్ఘకాలికంగా అనారోగ్యం గురైన మహిళలను గుర్తించి ఎ.ఎన్.సి రిజిస్ట్రేషన్ చేయాలని, మహిళలకు అవసరమైన రక్త పరీక్షలు చేయించుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు . జూలై 14,15 తేదీలలో అమ్మకు అక్షర వందనం కార్యక్రమం కింద గ్రామాల్లో చదువురాని మహిళలను గుర్తించి వారికి అక్షరాభ్యాసం చేపించి ఉల్లాస్ యాప్ లో నమోదు చేయాలని, తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా 10వ తరగతి, ఇంటర్ లో అడ్మిషన్ ఇప్పించాలని, 18 సంవత్సరాలలోపు దివ్యాంగ పిల్లల్ని గుర్తించే భవిత కేంద్రాలలో చేర్పించాలని, బడి బయట ఉన్న పిల్లల్ని గుర్తించి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అన్నారు.జూలై 16 17 తేదీలలో జీవనోపాదులు– ఆర్థిక కూర్పు కార్యక్రమం క్రింద మహిళలందరికీ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న లోన్ బీమా ప్రమాద బీమా అవగాహన కల్పించి, ప్రతి మహిళ పిఎంజెజేబివై, పీఎంజేబివై లో చేరేలా చూడాలని అన్నారు. గ్రామాలలో ఎవరు మైక్రో ఫైనాన్స్ నుంచి రుణాలు తీసుకోకుండా అవగాహన కల్పించాలని, ప్రస్తుత జీవనోపాధిని పెంపొందించుకొని సుస్థిర ఆదాయం పొందేల ప్రోత్సహించాలని, కుటుంబ ఆదాయ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు కొత్త వ్యాపారాల పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. జూలై 18న వనలక్ష్మి వ్రతం – ఆటో పాటల పోటీలు కార్యక్రమం కింద మహిళా శక్తి కార్యక్రమం చివరి రోజున వరలక్ష్మి వ్రతం లాగా వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొని పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని, స్వశక్తి మహిళా సంఘం సభ్యులందరూ తమ కుటుంబ సభ్యులందరి పేర్లతో ఇంటి ఆవరణలో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు.ఇందిరా మహిళా శక్తి కింద జిల్లాలో చేపట్టిన కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయాలని, పెద్ద ఎత్తున ప్రసక్తి మహిళా సంఘాల సభ్యులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు .

## మహిళ సమాఖ్య కు పాత గ్రామపంచాయతీ భవనం

**చొప్పదండి ,జూలై 9 (ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం ఆర్నకొండ



గ్రామపంచాయతీ పాత భవనాన్ని డ్వాక్రా మహిళా సంఘాల సమాఖ్య కు కేటాయించారు. ఇందుకు సహకరించిన ఎమ్మెల్యే సత్యం, ఎంపీడీవో, గ్రామ కార్యదర్శి లకు మహిళా సమాఖ్య కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుంటి స్వరూప శ్యాం, వివో అధ్యక్షురాలు గ ర్శకుర్తి నర్మద, వి ఓ ఏ లు ఏముండ్ల తార, చీకట్ల కవిత, సంధిరి పద్మ, భూస రవళి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపయోగంగా ఉన్న ఆర్వో ప్లాంట్లకు మరామ్మత్తులు

**ఎన్టిపిసి ,(ప్రజాజ్యోతి), జూలై 9:** గత కొంత కాలంగా నిరుపయోగంగా



ఉన్న ఎన్. టి .పి సి ప్రభావిత ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఆర్ ఓ ప్లాంట్లను రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో మరమ్మత్తు చేసి ఉపయోగంలోకి తీసుకువస్తున్నారు. ప్రభావిత ప్రాంతాల ప్రజల సౌకర్యార్థం పి కె. రామయ్య కాలనీ , నర్రాశాలపల్లి, సత్య సాయి సేవా సమితి వద్ద గతంలో ఎన్ టి పి సి సంస్థ ఆర్ ఓ ప్లాంట్లు ఏర్పాటు చేసింది. అయితే గత కొంత కాలంగా అవి నిరుపయోగంగా ఉన్నాయి. స్థానికుల అభ్యర్థన మేరకు వాటిని మరమ్మత్తు చేసి ఉపయోగంలోకి తీసుకురావడానికి ఎన్ టి పి సి సంస్థ రామగుండం నగర పాలక సంస్థకు రూ. 5.50 లక్షలు మంజూరు చేసింది. దీంతో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) %ఽ% కమీషనర్ అరుణ శ్రీ ఆదేశాల మేరకు రామగుండం నగర పాలక సంస్థ అధికారులు యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టారు. బుధవారం పి కె రామయ్య కాలనీ లోని ఆర్ ఓ ప్లాంటు మరమ్మత్తు పూర్తి చేసుకొని ఉపయోగంలోకి వచ్చింది. త్వరలోనే నర్రశాలపల్లి, సత్యసాయి సేవా సమితి ఆర్ ఓ ప్లాంట్లు కూడా ఉపయోగంలోకి తీసుకువస్తామని నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రామన్, డి ఇ ఇ ఖాజా జమీల్ అహ్మద్ తెలిపారు.

## ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకాన్ని కేంద్ర ప్రభుత్వం నిలిపివేయాలి

**ఇల్లందకుంట,జూలై09( ప్రజాజ్యోతి ):** నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రభుత్వ




రంగ సంస్థలను, వనరులను పెద్ద మొత్తంలో గుత్తా పెట్టుబడుదారుల కు ఆదానీ, అంబానీ వంటి కార్పొరేట్ గ్రూపుల చేతుల్లోకి వెళ్లేందుకు కృషి చేస్తుందని చెల్పూరి రాము, విమర్శించారు. ఇల్లందకుంట మండల కేంద్రంలో సార్వత్రిక సమ్మె లో భాగంగా నిరసన వ్యక్తం చేసి రాము మాట్లాడుతూ.. ప్రభుత్వ రంగ సంస్థలను క్రమ పద్ధతిలో మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరిస్తుందని అన్నారు. ఈ విధానాల వల్ల భారత దేశ స్వాలంబన ను బలహీన పరుస్తూ ప్రజలకు అత్యవసర సేవలను అందుబాటులో లేకుండా మోడీ ప్రభుత్వం చేస్తుందని అన్నారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న నయా ఉధరవాద నమూనా వలన రికార్డ స్థాయిలో ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయని దేశంలో ఉన్న సంపద కొద్దిమంది కోటీశ్వరుల చేతిలో పెట్టేందుకు మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందని విమర్శించారు. మోడీ ప్రభుత్వం తక్షణమే ప్రభుత్వ రంగాన్ని అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ప్రయోజనం చేసే చట్టాలను తొలగించే విధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. జాతీయ విద్యా విధానం పేరుతో విద్యారంగంలో కార్పొరేట్ విధానాలను మోడీ ప్రభుత్వం అమలు చేసే విధానాన్ని అనుసరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్ లను బలవంతంగా రుద్దే ప్రయత్నం చేస్తే భవిష్యత్తులో ప్రజా ఉద్యమాల ద్వారా అడ్డుకుంటామని హెచ్చరించారు. తక్షణమే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తూరి మల్లయ్య, గంధసిరి సంపత్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జంబుకం వెంకన్న, మండల అధ్యక్ష కార్యదర్శులు రావు ఎల్లయ్య, రేణికుంట్ల సారయ్య, తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన జిల్లా సహాయ కార్యదర్శి సదయ్య, హమాలి సంఘం మండల అధ్యక్షులు శ్రీనివాస్, కనకయ్య, ప్రభాకర్, శ్రీనివాస్, నరేష్, కృష్ణమూర్తి, సారయ్య, రాజు, తిరుపతి, వెంకన్న కార్మికులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు పిఆర్సి వెంటనే అమలు చేయాలి

**టీఎస్ యు టిఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి జంగిటి రాజు**



**కొనరావుపేట:జూలై.9(ప్రజా జ్యోతి):**
మండలంలో టీఎస్ యుటిఎఫ్ సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమం అన్ని పాఠశాలల్లో నిర్వహించడం జరిగిందని టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిజంగిటి రాజు అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2023 జూలై 1 నుండి అమలు చేయాల్సిన పిఆర్సి ఇప్పటికీ రెండు సంవత్సరాలు గడిచినా నివేదిక వెలువరించకపోవడం అన్యాయమని, వెంటనే పిఆర్సి నివేదికను బహిర్గత పరిచి ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల తో చర్చించి అందరికీ ఆమోదయోగ్యమైన ఫిట్మెంట్తో వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా పెండింగ్లో ఉన్న రిటైర్మెంట్ అయినా ఉద్యోగుల బెనిఫిట్స్ వెంటనే రిలీజ్ చేయాలని, జిపిఎఫ్ లోన్స్ పార్ట్ ఫైనాన్స్, టి జి జి ఎల్ ఐ ఫైనల్ పేమెంట్స్ మరియు సరెండర్ లీవ్స్ పెండింగ్ బిల్లుల అన్నింటిని వెంటనే రిలీజ్ చేయాలని, సూచించారు రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు ఈ ప్రయత్నం జరగాలని కోరారు.అన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రి ప్రైమరు తరగతులు ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు గుండమనేని మహేందర్ రావు,మండల అధ్యక్షుడు గాలిపల్లి సంతోష్, ఎం ఎస్ టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి శ్రీనివాస్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయిని ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రామగిరిలో ఎంపీటీసీ స్థానాల పెంపునకు బీజేపీ డిమాండ్

**- జనాభా పెరుగుదలబి ఆధారంగా మరో 11 స్థానాల ఏర్పాటుకు విజ్ఞప్తి**

**- బిజెపి నేత మొల్మురి. శ్రీనివాస్**

**రామగిరి, జూలై 09 (ప్రజాజ్యోతి) :**రామగిరి మండలంలోని గ్రామ పంచాయతీలలో జనాభా పెరుగుదల, పంచాయతీ విస్తరణలను దృష్టిలో ఉంచుకొని మండల పరిషత్ టె రి టో రి య ల్ కన్స్టిట్యూయెన్సీ (ఎంపీటీసీ) స్థానాలను పెంచాలని భారతీయ జనతా పార్టీ నేత మొల్మురి. శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఎంపీటీసీ స్థానాల పై ప్రజాభిప్రాయ సేకరణకు ఎంపీడీవో బద్రి.శైలజరాణి నోటిఫికేషన్ జారీ చేసిన నేపథ్యంలో బీజేపీ నాయకులు ఎంపీడీవోను కలిసి అధికారికంగా వినతిపత్రం సమర్పించనున్నట్లు బుధవారం పత్రిక సమావేశంలో తెలిపారు. ప్రస్తుతం మండలంలో 12 ఎంపీటీసీ స్థానాలు ఉన్నప్పటికీ, వాటితో సరిపడే పరిస్థితి లేదని, మొత్తం 23 స్థానాలు ఉండేలా మరో 11 కొత్త ఎంపీటీసీ లను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీకి ఒక్కో ఎంపీటీసీ ఉండేలా మార్పులు చేయాలని కోరుతూ, కల్వచెర్ల, రత్నాపూర్, బేగంపేట గ్రామాలకు రెండేసి, అలాగే రామాయపల్లి, రాజాపూర్, వకీల్పల్లె (పన్నూరు), చందనపూర్, జల్లారం, ముస్త్యాల, సుందిళ్ళ, నవాబ్ పేట, లొంక కేసారం, ఆదివారంపేట, లద్నాపూర్, నాగేపల్లి, పెద్దంపేటలకు ఒక్కొక్క ఎంపీటీసీ చొప్పున ఏర్పాటుకు ప్రస్తావించారు. 2011 జనాభా గణాంకాల ఆధారంగా అప్పట్లో ఏర్పాటైన ఎంపీటీసీలు ప్రస్తుతం మారిన వాస్తవిక పరిస్థితులకు సరిపోవడం లేదని, గ్రామాల విస్తరణతోపాటు జనాభా పెరిగినందున తాజా ప్రాతిపదికన నియమావళిని రూపొందించాలని బీజేపీ నేతలు సూచిస్తున్నారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ఎంపీటీసీ ఫోరం మాజీ అధ్యక్షుడు మొల్మురి.శ్రీనివాస్, సీనియర్ నాయకులు తీగల శ్రీధర్, మెరుగు శ్రీకాంత్, నాగరాజులు పాల్గొననున్నారు.



# రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం దరఖాస్తుల గడువు తేదీ పొడిగింపు

**-ఈ నెల 12 లోపు దరఖాస్తు చేసుకోవాలి**

**-సింగరేణి సీఎండీ బలరాం**



**గోదావరిఖని , జులై 9(ప్రజా జ్యోతి):**
రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం దరఖాస్తుల గడువు తేదీని పొడగించినట్లు సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ ఒక ప్రకటనలో తెలిపారు.దరఖాస్తుల స్వీకరణ గడువును ఈనెల 12వ తేదీ వరకు పొడిగించామని,ఈ పథకం ద్వారా తెలంగాణ నుండి సివిల్స్ ప్రిలిమ్స్ లో పాసై మెయిన్స్ కు హాజరవుతున్న అభ్యర్థులకు ఒక్కొక్కరికి రూ.లక్ష ఆర్థిక ప్రోత్సాహకాన్ని అందిస్తున్నట్లు వెల్లడించారు.దరఖాస్తుల స్వీకరణకు గతంలో ఇచ్చిన గడువు తేదీ ఈనెల 7తో ముగిసిపోయిందని,అభ్యర్థుల నుంచి వస్తున్న విజ్ఞప్తులు, రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు గడువు తేదీని ఈ నెల 12వ తేదీ వరకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.సివిల్స్ ప్రిలిమ్స్ లో పాసైన తెలంగాణ ప్రాంత అభ్యర్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అర్హత గల అభ్యర్థులు 12వ తేదీలోపు దరఖాస్తులు అన్లైన్ లో సమర్పించాలని విజ్ఞప్తి చేశారు.సివిల్స్ ప్రిలిమ్స్ పాసైన సింగరేణి ఉద్యోగుల పిల్లలకూ రూ.లక్ష చొప్పున ప్రోత్సాహకం అందించనున్నట్లు తెలిపారు.గతే ఏడాది ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి,ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకాన్ని ప్రారంభించారని,గతే ఏడాది 140 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున ప్రోత్సాహక నగదును అందజేసినట్లు పేర్కొన్నారు.వీరిలో 20 మంది మెయిన్స్ లోనూ పాసై ఇంటర్వ్యూకి ఎంపిక కాగా వారికి కూడా ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున ప్రోత్సాహకాన్ని అందించామని,ఇదే విధంగా ఈ ఏడాది కూడా తెలంగాణ ప్రాంత అభ్యర్థులకు ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు.

# గంజాయి ముఠా అరెస్టు

**-రూ.3.75లక్షల విలువైన గంజాయి, 2బైకులు, 4 మొబైల్ ఫోన్స్ స్వాధీనం**

**-యువత గంజాయి బారిన పడద్దు - హుజురాబాద్ ఏసీపీ మాధవి**




**జమ్మికుంట,జూలై09( ప్రజాజ్యోతి ) :**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఎఫ్ సి ఐ సమీపంలో నిషేధిత గంజాయి అమ్మేందుకు వచ్చిన నలుగురు యువకులను అరెస్టు చేసి రిమాండ్ కి పంపినట్లు హుజురాబాద్ ఏసీపీ మాధవి తెలిపారు. జమ్మికుంట పట్టణ పోలీస్ స్టేషన్ లో పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు. మంగళవారం సాయంత్రం పట్టణ శివారులోని నిషేధిత గంజాయి విక్రయించేందుకు నలుగురు వ్యక్తులు వస్తున్నారని ముందస్తు పక్కా సమాచారంతో పెట్రోలింగ్ చేస్తుండగా రెండు బైకులపై వచ్చిన నలుగురు యువకులు పట్టుకుని విచారించి వివరాలు సేకరించినట్లు చెప్పారు. వారివద్ద నుండి రూ.3.75 లక్షల విలువగల 15 కిలో ల గంజాయి, 2బైకులు. 4 మొబైల్ సెల్ స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. అరెస్ట్ అయిన వారిలో మహమ్మద్ అఫ్రిద్ (21), పాశం తరుణ్(25), జంగం శశిప్రీతం(24), బండి పూర్ణ చందర్(23) ఉన్నారని వివరించారు. యువకులు గంజాయి బారిన పడవద్దని, ఎవరైనా గంజాయి విక్రయించిన, సేవించిన పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. గంజాయి సేవించిన తర్వాత వారిని పట్టుకునేందుకు గాను తమ వద్ద ప్రత్యేక పరికరాలు ఉన్నట్లు ఏసీపీ చెప్పారు.. ఎస్ఐ సతీశ్, హెడ్ కాని స్టేబుల్ మహమ్మద్ యాకూబ్, కానిస్టేబుల్ లు అబ్దుల్ ఖదీర్, రాజేందర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు..

# సీసీఐ, ఎస్ఐఐఎల్ పునరుద్ధరణకు చొరవ చూపండి

**- కేంద్ర మంత్రి కుమారస్వామికి రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి**



**రామగిరి, జూలై 09 (ప్రజాజ్యోతి) :**
తెలంగాణలో మూతపడిన రెండు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలైన సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ), స్పాంజ్ ఐరన్ ఇండియా లిమిటెడ్ (ఎస్ఐఐఎల్) పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ నేపథ్యంలో బుధవారం నాడు ఢిల్లీలో కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామిని కలిసి మంత్రి శ్రీధర్ బాబు వినతిపత్రం సమర్పించారు. పారిశ్రామిక అభివృద్ధి, స్థానిక ఉపాధి కల్పనతో జాతీయ స్థూల దేశీయోత్పత్తికి (జీడీపీ) గణనీయంగా తెలంగాణ రాష్ట్రం దోహదపడగలదని పేర్కొన్నారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా తెలంగాణలో ఇప్పటికే విజయవంతంగా నడుస్తున్న రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్సిఎల్) మాదిరిగా ఆదిలాబాద్ జిల్లాలోని మంజిరా వద్ద ఉన్న సీసీఐ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని ఎస్ఐఐఎల్ను పునరుద్ధరిస్తే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని వివరించారు. ఈ పునరుద్ధరణ ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరిగి, ప్రాంతీయ సమతుల్య అభివృద్ధికి బాటలు వేయవచ్చని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. మంత్రి విజ్ఞప్తిపై కేంద్ర మంత్రి కుమారస్వామి సానుకూలంగా స్పందించారని, త్వరలోనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని శ్రీధర్ బాబు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్ర మంత్రికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# తప్పిపోయిన యువతి

**- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న మల్యాల పోలీసులు**




**మల్యాల ,జులై 9, ప్రజా జ్యోతి:** చందుర్తి మండలం మూడపల్లి గ్రామానికి చెందిన బైరోజు నరసయ్య కమ్మర్ పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. గత రెండు రోజుల క్రితం బతుకు తెరువు కోసం మల్యాల మండలం సర్వాపూర్ గ్రామంలోని బాసోజు రాజేశం ఇంటికి బై రోజు నరసయ్య తన కూతురుతో వచ్చినాడు. మంగళవారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో బై రోజు నరసయ్య చిన్న కూతురు అయిన బై రోజు రమ్య (27) అనునామె బయట సైకిల్ తొక్కుకుంటానని వెళ్ళింది. చాలాసేపు అయినా తిరిగి ఇంటికి రాకపోవడంతో ఆమె గురించి బయట చుట్టుపక్కల బంధువుల ఇంట్లో ఎంత వెతికిన ఆచూకీ లభించలేదు. ఈ విషయంపై బైరోజు రమ్య తండ్రి అయిన బై రోజు నరసయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉమెన్ మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు.

## సిసి రోడ్ల అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**జగిత్యాల్ టౌన్,జులై 9, (ప్రజాజ్యోతి):** జగిత్యాల పట్టణంలో 21.22.32.33.34.39,40 వార్డుల్లో 1 కోటి రూపాయలతో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్ల అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్.పోచమ్మ బోనాల సందర్భంగా పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగ రావు,కమిషనర్ స్పందన ,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, అడువాల జ్యోతి లక్ష్మణ్,చెట్పల్లి సుధాకర్, దయాళ శంకర్,ఎల్లారెడ్డి,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ లు అల్లెగంగాసాగర్,కోరే గంగమల్లు,పిట్టధర్మరాజు,సమిండ్ల శ్రీనివాస్, అవారీ శివ కేసరి బాబు,పులి రమ, ఏవో శ్రీనివాస్, డిఈ వరుణ్, ఏఈ లు ,అనిల్, శరన్,మున్సిపల్ సిబ్బంది,మాజీ కౌన్సిలర్ లు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ని కలిసిన గంగపుత్రులు



**జగిత్యాల్ టౌన్, జులై 9, (ప్రజాజ్యోతి):** జగిత్యాల పట్టణంలో 39వ వార్డు వాణీనగర్ లో బుధవారం రోజున పలు అభివృద్ధి పనులకు విచ్చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ని కలిసి వినతి పత్రాన్ని సమర్పించిన గంగపుత్రులు ఎమ్మెల్యే కి సంఘ భవన నిర్మాణానికి నిధుల గురించి సమస్యల గురించి విన్నవించగా ఈ విషయంపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి నిధులు కేటాయిస్తాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్లు గిరి నాగభూషణం అడువాల జ్యోతి మాజీ కౌన్సిలర్లు జుంబర్తి రాజ్ కుమార్,సమ్మిండ్ల శ్రీనివాస్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు గుమ్ముల అంజయ్య, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా మాజీ డైరెక్టర్ జుంబర్తి శంకర్, కట్లకుంట శంకర్ ఆరుముల దేవేందర్ గుమ్ముల శంకర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులను కాలరాస్తే ఊరుకునేది లేదు

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల బాబు**




**సైదాపూర్, జులై 9, ప్రజా జ్యోతి ::** కార్మికుల హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాసేందుకు ప్రయత్నాలు చేస్తుందని, వెంటనే కార్మిక చట్టాలను సవరిస్తే ఊరుకునేది లేదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల బాబు హెచ్చరించారు. బుధవారం సైదాపూర్ మండల కేంద్రంలో కార్మిక చట్టాల సవరణకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం చేస్తున్న లేబర్ కోడ్ వల్ల వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో కార్మికులు వారి హక్కులను సాధించుకోవడానికి కార్మిక సంఘాలు లేకుండా చేస్తుందన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, తక్షణమే 10 గంటల విధానాన్ని విరమించుకోవాలని, కనీస వేతనం 26000 ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సంఘటిత, అసంఘటిత కార్మికులకు వెంటనే 9000 రూపాయల పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఆయన కోరారు. కార్మికుల హక్కులను విస్మరిస్తున్న బీజేపీ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. దేశ సంపదను దోచి కార్పొరేట్ శక్తులకు అంకితం చేసే విధంగా బిజెపి పాలన ఉందని ఆయన అన్నారు. లేబర్ కోడ్ అమలు చేయడం ద్వారా 13 రకాల కార్మిక చట్టాలకు భంగం కలుగుతుందని, సంఘటిత అసంఘటిత కార్మికులకు, అంతర్ రాష్ట్ర కార్మికులకు అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ పళ్ళ తిరుపతి, సిపిఐ, సిపిఎం పార్టీల మండల కార్యదర్శులు లంకదాసరి కళ్యాణ్, గుండేటి వాసుదేవ్, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు రామ్మూర్తి, ఆశ వర్కర్ల సంఘం అధ్యక్షురాలు శ్యామల, ఆర్టీసీ యూనియన్ నాయకులు రాజయ్య, సిపిఐ నాయకులు దొరికిన అనిల్, కొమ్ముల సమ్మయ్య, నలుబల రవి తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**మల్యాల ,జులై 9, ప్రజా జ్యోతి:** మల్యాల మండలంలో వివిధ కారణాలతో మృతి చెందిన మృతుల కుటుంబాలను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బుధవారం పరామర్శించారు.ఇటీవల ప్రమాద వశాత్తూ మృతి చెందిన మల్యాల కు చెందిన జాడ గణేష్, ధైయ్యల రాజ్ కుమార్, ఒబులపూర్ గ్రామానికి చెందిన ఎమునూరి సత్తవ్వ , మద్దుట్ల గ్రామానికి చెందిన సల్లూరి తిరుపతి గౌడ్, రామన్నపేట గ్రామానికి చెందిన క్యాతం నరసింహ రెడ్డి , కోరుట్ల బుచ్చయ్య కుటుంబాలను పరామర్శించారు. అలాగే పాము కాటుకు గురై చికిత్స పొందుతన్న ముత్యంపేట గ్రామానికి చెందిన కందారి రమణ రెడ్డి నీ పరామర్శించారు. మృతి చెందిన జడ గణేష్ , ఎమునూరి సత్తవ్వ, సాల్లూరి తిరుపతి గౌడ్ కుటుంబాలకు ఒక్కరికీ 5000 /- అయిదు వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఎమ్మెల్యే వెంట మల్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, కరీంనగర్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు ముత్యం శంకర్ గౌడ్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు మ్యాక లక్ష్మన్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దొంగ ఆనందరెడ్డి , వేల్మ లక్ష్మారెడ్డి , మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శనిగరావు తిరుపతి, సంత ప్రకాష్ రెడ్డి , లక్ష్మణ చారి, నాగులపట సంజీవ్ , బాబు, బండి రవిగౌడ్, జంగిలీ హన్మంతు, కిషన్ రెడ్డి , నరేష్ , భూమన్న శ్యామ్ సుందర్, శరత్ బట్టు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## లంబాడిపల్లి గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం



**మల్యాల ,జులై 9 ,ప్రజా జ్యోతి:** మల్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో లంబాడిపల్లి గ్రామంలో ఉచిత పశువుల వైద్య శిబిరాన్ని మల్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బత్తిని మల్లీశ్వరి శ్రీనివాస్ గౌడ్ బుధవారం ప్రారంభించారు. మల్యాల వెటర్నరీ డాక్టర్ రాజకుమార్ నేతృత్వంలో డాక్టర్ కమలాకర్ ,డాక్టర్ రాకేష్,యం శ్రీనివాస్ బాబు, బి అనిత, యం మల్లేష్, ఆర్ కిషోర్ బృందం ఆవులను , బర్లను, గొర్రలను పరీక్షించి వాటికి కావలిసిన మందులు ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమములో ఏయంసీ సెక్రటరీ వరలక్ష్మి, సూపర్ వైజర్ శ్రీదేవి డైరెక్టర్లు కనుకట్ల జలంధర్, బర్ల లింగన్న , కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రం వెంకన్న గౌడ్, చంద్రయ్య మిల్కురి గంగారెడ్డి. ముత్యాల నర్సింహరెడ్డి, గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

## గల్ఫ్ కార్మికుడి కొడుకు చార్టర్డ్ అకౌంటెంట్



**మల్యాల ,జులై 9 ,ప్రజా జ్యోతి:** గల్ఫ్ కార్మికుడి కొడుకు చార్టెడ్ అకౌంటెంట్ ఫైనల్ ఎగ్జామ్ లో ప్రతిభను చాటాడు.తన తల్లిదండ్రుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టాడు. మల్యాల మండలం తాటిపల్లి గ్రామానికి చెందిన ఏనుగుల మల్లేష్ గంగ లక్ష్మి కుమారుడు మనోజ్ చార్టర్డ్ అకౌంటెంట్ ఎగ్జామ్ పాస్ అయి తమ గ్రామంలో మొట్టమొదటి చార్టెడ్ అకౌంటెంట్ గా తన ముద్రను వేసుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ కాలంలో యువత చెడు సావాసాలతో తమ భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్న తరుణంలో ఏనుగుల మనోజ్ సాధించిన ఘనతను పలువురు గ్రామస్తులు కొనియాడారు. దుబాయ్ లో గల్ఫ్ కార్మికునీగా పనిచేస్తున్న మనోజ్ తండ్రి మల్లేష్ ఈ విషయం తెలుసుకొని సంతోషం వ్యక్తం చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సన్మాన సభను విజయవంతం చేయండి మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కవ్వంపెల్లి రవి పిలుపు



**హుజూరాబాద్, జూలై09(ప్రజా జ్యోతి):** హుజూరాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏం హెచ్ డి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కవ్వంపల్లి రవి మాట్లాడుతూ జూలై 16 నాడు హైదరాబాద్ హబ్సిగూడలో సుప్రభాత్ హోటల్ లో మాదిగహక్కులదండోరాఆధ్వర్యంలో ఎస్సి,ఎస్టి, మైనారిటీ,సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆత్మీయ సన్మాన సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. హుజురాబాద్ నియోజకవర్గం నుంచి ఏం హెచ్ డి సంఘ సభ్యులు అధిక సంఖ్యలో తరలి వెళ్ళాలని, క్రింది స్థాయి కార్యకర్త నుండి అడ్లూరి మంత్రి స్థాయికి ఎదగడం గొప్ప తరుణమని కొనియాడారు. రానున్న రోజుల్లో మంత్రిగా బడుగు బలహీనవర్గాలకు విశిష్ట సేవలు అందించేందుకు దార్శనీయంగా ఉండాలని కోరుకుంటూ, ఇట్టి సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కవ్వంపలి రవి మాదిగ మాట్లరమేష్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నాయకులు చెరుకు సంపత్ పోచయ్య, కవిత తదితరులు పాల్గొన్నారు.

## రామకృష్ణ కళాశాలలో గోరింటాకు సంబరాలు



**కోరుట్ల జులై 09 ప్రజాజ్యోతి ప్రతినిధి:** ఆషాడ మాసం సందర్భంగా కోరుట్ల పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన గోరింటాకు సంబరాలు ఎంతగానో అలరించాయి. మన సాంప్రదాయం ప్రకారం ఆషాడమాసంలో గోరింటాకు పెట్టుకుంటే ఎలాంటి వ్యాధులకు గురి కాకుండా ఆరోగ్యంగా ఉండవచ్చని, వర్షాకాలం ప్రారంభంలో వచ్చే వ్యాధులను తట్టుకునే శక్తి ఉంటుందని కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ హరిప్రియ అంజయ్య గౌడ్, ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్, అధ్యాపక బృందం మరియు అధిక సంఖ్యలో విద్యార్థినిలు పాల్గొన్నారు.

## వర్కింగ్ జర్నలిస్టు చట్టాలను కొనసాగించాలి

**- మజీథియా వేజ్ బోర్డు అమలు చేయాలి**

**- టిడబ్ల్యుజెఎఫ్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు**



**జమ్మికుంట, జూలై09( ప్రజాజ్యోతి ):** దేశంలో వర్కింగ్ జర్నలిస్టు చట్టాలను యధావిధిగా కొనసాగించాలని, అదేవిధంగా జస్టిస్ మాజీథియా కమిటీ సిఫార్సుల ఆధారంగా వేజ్ బోర్డును అమలు చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపూరావు డిమాండ్ చేశారు. కార్మిక చట్టాల రద్దుకి నిరసనగా కార్మిక సంఘాల పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా నిర్వహించిన సమ్మె కు సంఘీభావం గా బుధవారం కరీంనగర్ జిల్లా కేంద్రంతో పాటు హుజురాబాద్ లో కార్మిక సంఘాలతో కలిసి జర్నలిస్టులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... 44 కార్మిక చట్టాలతో పాటు రెండు వర్కింగ్ జర్నలిస్టు చట్టాలను తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలను వెంటనే నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలన్నారు. ఎన్నో ఏండ్లుగా వర్కింగ్ జర్నలిస్టు చట్టం అమలులో ఉందనీ, దాన్ని రద్దు చేయాలనే ఆలోచన విరమించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు వేజ్ బోర్డు అమలు చేయాలని కోరారు. జర్నలిస్టుల పట్ల వివక్ష చూపటం మంచిది కాదన్నారు. మీడియాలో కార్పొరేట్లు ఎంటర్ అయిన తర్వాత పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని, జర్నలిస్టుల హక్కులు హరించి వేస్తున్నారన్నారు. ప్రజాసమస్యలపై అధ్యయనం, హక్కుల సాధన దిశగా జర్నలిస్టులు ముందుకుపోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు చట్ల శంకర్, గాదె కరుణాకర్ రావు, శంకర్ రెడ్డి, నరేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల భారీ ప్రదర్శన ర్యాలీ



**కోరుట్ల జులై 09 ప్రజాజ్యోతి ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ఉద్యోగ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మిక సంఘాల పిలుపుమేరకు ఏఐటియుసి ఆధ్వర్యంలో కార్మికులు తో భారీ ప్రదర్శన నిర్వహించారు బుధవారం రోజున కోరుట్ల డివిజన్ కేంద్రంలో ఏఐటియుసి అనుబంధ కార్మిక సంఘాలైన మున్సిపల్ వర్కర్స్ మధ్యాహ్న భోజనం పథకం వర్కర్స్ హమాలి కార్మికులు బీడీ కార్మికులతో భారతదేశంలోని కేంద్ర జాతీయ రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కార్మిక సంఘాల పిలుపుమేరకు ఈరోజు దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మున్సిపల్ కార్యాలయం నుండి జాతీయ రోడ్డు వెంట ఆర్డిఓ కార్యాలయం చేరుకొని ధర్నా నిర్వహించి ఆర్డీఓకు వినతి పత్రం ఇచ్చారు ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులను రద్దు తో పాటు కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని కాంట్రాక్ట్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కనీస పెన్షన్ 9000 రూపాయలు ఇవ్వాలని సామాజిక భద్రత కల్పించి అంగన్వాడి మధ్యాహ్న భోజనం ఆశ వర్కర్లను ప్రభుత్వ స్కీం వర్కర్లుగా గుర్తించాలని పిఎఫ్ ఈఎస్ఐ బీమా సౌకర్యం కల్పించి సంక్షేమ పథకాలు అమలు చేయాలని తదితర డిమాండ్ల తో ఎర్రజెండాలు చేతగూని నినాదాలు చేశారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి కార్మిక ఉద్యోగ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి చర్చించాలని కోరారు లేనియెడల జులై 21 నుండి ఆగస్టు నెల చివరి వరకు జరిగే పార్లమెంటు సమావేశ సందర్భంగా చలో ఢిల్లీ ప్రోగ్రాం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘ నేతలు సాయికుమార్ గంగారం ముత్తయ్య పద్మ చిన్నవేని దశరథం గంగు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో సమ్మె సక్సెస్ -విధులకు హాజరుకాని కార్మికులు

**బోసిపోయిన గనులు**



**గోదావరిఖని , జులై 9(ప్రజా జ్యోతి):** దేశవ్యాప్తంగా జాతీయ కార్మిక సంఘాలు తలపెట్టిన ఒకరోజు సమ్మె సింగరేణి లో సక్సెస్ అయింది.బుధవారం ఆర్ జీవన్ ఏరియాలోని భూగర్భ గనులు ఓసిపి ఫైవ్ లో కార్మికులు స్వచ్ఛందంగా విధులకు హాజరు కాలేదు.గనులన్నీ బోసిపోయాయి.దాదాపు 80 శాతం కార్మికులు విధులకు దూరంగా ఉన్నారు.బిఎంఎస్ మినహా మిగతా జాతీయ కార్మిక సంఘాలన్నీ ఆయా బొగ్గు గనులపై పెద్ద ఎత్తున ఆందోళన,నిరసన కార్యక్రమాలు చేపట్టాయి.ఆర్జీవన్ ఏరియాలో జనరల్ షిఫ్ట్,మొదటి షిఫ్ట్ కలిపి 3169 మంది కార్మికులకు గాను 2556 మంది కార్మికులు విధులకు హాజరు కాలేదు.రెండో షిఫ్ట్ లో 883 మంది కార్మికులకు 747మంది కార్మికులు విధులకు హాజరు కాలేదు.సింగరేణి వ్యాప్తంగా 6 జిల్లాలలో 17 ఓపెన్ కాస్ట్ గనులు,22 భూగర్భ గనులు ఉన్నాయి.ఇందులో సుమారు 38వేల మంది కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు.కేంద్రంలో మోదీ వ్యవహరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడుతూ కార్మికులు సమ్మెలో దిగారు.ఒకరోజు సమ్మె ప్రభావంతో సింగరేణికి రూ.76కోట్ల నష్టం వాటిల్లగా,కార్మికులు రూ.13 కోట్ల వేతనాల రూపంలో కోల్పోయే అవకాశం ఉందని సింగరేణి యాజమాన్యం ప్రకటించింది.

## పాప పరిహారిని ఏకాదశి వ్రతం

**బ్రహ్మశ్రీ గర్రెపల్లి మహేశ్వరశర్మ**




**కోరుట్ల జులై 09 ప్రజాజ్యోతి ప్రతినిధి:** ఈ జన్మతో పాటూ గత జన్మలో కూడా మనం చేసిన పాపాలకు పరిహారాన్ని అనుగ్రహించే శక్తివంతమైనది ఏకాదశి వ్రతమని శృంగేరి శారదాపీఠ ఆస్థాన పౌరాణికులు బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ పేర్కొన్నారు. సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో కోరుట్ల వాసవి కళ్యాణ భవనంలో 'శ్రీ నారద మహా పురాణ సప్తాహం' 6వ రోజు బుధవారం వైభవంగా జరిగింది. సమితి శాశ్వత సభ్యులు గుండేటి భృగుమహర్షి, గొడ్డుబర్ల రాజగంగారాం దంపతులు గురు వందనం చేశారు. ప్రవచనంలో భాగంగా ఏకాదశి రోజున ఉపవాసం ఉండే వ్రత మహత్యం చాలా గొప్పదన్నారు. రుక్మాంగద మహారాజు ఏకాదశి వ్రతాన్ని భంగం చేయడానికి మోహిని అవతరించి ఎంత ప్రయత్నించినా, ఆయన వ్రతం తప్పకుండా ప్రాణ త్యాగానికి సిద్ధపడ్డాడని పేర్కొన్నారు. నదులన్నింటిలో గంగ అత్యంత పవిత్రమైనదని, గంగా స్నానం ఎంతో పుణ్యఫలమైనదని పేర్కొన్నారు. గంగ వద్దకు వెళ్లి స్నానం చేయలేకపోయినా, మనం ఇంట్లో స్నానం చేసే సమయంలో 3సార్లు 'గంగా' అని స్మరిస్తే చక్కటి ఫలితం ఉంటుందని డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు మంచాల జగన్, ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ, పురాణ కమిటీ చైర్మన్ పడిగెల శ్రీనివాస్, కన్వీనర్ మోటూరి రాజు, నిర్వాహకులు మద్రి శంకరయ్య, చౌదారపు శ్రీనివాస్, వొటారి చిన్న రాజన్న, ఎనుగందుల శ్రీనివాస్, కట్టెకోల జనార్దన్, వనపర్తి చంద్రమోహన్, చక్కరి వెంకటేశ్వర్, పడిగెల పవన్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక నిబద్ధతగల నేతకు కాంగ్రెస్‌లో స్థానం దక్కుతుందా?



## జాతీయ స్థాయిలో గుర్తింపు - ప్రాంతీయ స్థాయిలో నిర్లక్ష్యం?

## డా. వి. నరేందర్ రెడ్డి రాజకీయ ప్రయాణం చర్చనీయాంశం

**కరీంనగర్ బ్యూరో, జూలై 09, (ప్రజాజ్యోతి)**
తెలంగాణ రాజకీయ వేదికపై ప్రస్తుతం చర్చనీయాంశంగా మారిన పేరు డా. వి. నరేందర్ రెడ్డి. విద్యా రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఆయన, రాజకీయ రంగంలో పాదం పెట్టి ఇప్పటికే రెండుసార్లు పోటీ చేసి పరాజయం చవిచూశారు. మొదటగా అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన ఆయన, తరువాత పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ పార్టీ తరఫున బరిలోకి దిగినా మరోసారి ఓటమి పాలయ్యారు. కానీ పార్టీపైన ఆయన నమ్మకం మాత్రం తగ్గలేదు.

**సేవలు ఉన్నా గుర్తింపు లేదు**

కాంగ్రెస్ పార్టీ తరఫున పని చేస్తున్నామని చెప్పే నాయకులు ఎందరో ఉన్నారు. అయితే అందరికీ అవకాశాలు దక్కడం లేదు. నరేందర్ రెడ్డి పరిస్థితి కూడా అలాగే ఉంది. పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవుతూ, అధికారికంగా నియామకం ఏదీ లేకుండా కొనసాగుతున్న ఆయన పరిస్థితి దయనీయంగా ఉంది.అంతేకాదు, పార్టీలో ఉన్న అనేక మంది సీనియర్ నాయకులు ఇప్పటికే దశాబ్దాలుగా విధేయత చూపిస్తూ పని చేస్తున్నారు. వారిని పక్కనపెట్టి రాజకీయంగా నూతనంగా ఎదుగుతున్న నరేందర్ రెడ్డికి పదవి ఇవ్వడం అంటే అవినాభావంగా మారుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మేము ఎన్నాళ్ళుగానో పని చేస్తున్నాం... మాకు పదవి లేదు... మేం పోటీ చేయలేదు కనుకేనా? ఒకరికి రెండుసార్లు అవకాశం ఇచ్చి, మమ్మల్ని పక్కన పెట్టడం ఎంతవరకు న్యాయం?" అంటూ అసంతృప్తి వినిపిస్తోంది.

**కళాశాలల నుంచి సభాస్థలాల దాకా...**

డా. వి. నరేందర్ రెడ్డి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలన్న సంకల్పంతో ప్రారంభించిన ఆల్ఫోర్స్ విద్యాసంస్థలు రాష్ట్రవ్యాప్తంగా విశ్వాసం పొందాయి. వందలాది మందికి విద్యా అవకాశాలను అందించడమే కాదు, వారికి జీవితాల మార్గాన్ని చూపించడంలో ఆయన పాత్ర కీలకమైంది. అయితే విద్యారంగంలో విజయాన్ని రాజకీయంగా మార్చుకునే ప్రయత్నం మాత్రం ఇప్పటిదాకా ఫలితం ఇవ్వలేకపోయింది.విద్యా రంగం నుంచి రాజకీయ రంగానికి వచ్చిన నేతలకీ ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు ఉండటం మామూలు కాదు. కానీ నరేందర్ రెడ్డి తన విద్యాసంస్థల ద్వారా సామాజిక మద్దతు సేకరించే ప్రయత్నం చేశారు. ప్రశ్నించాల్సిన విషయం, అదే సామాజిక మద్దతు రాజకీయ విజయంలోకి ఎలా మారుతుందన్నదే.

**సామాజిక సేవలు మైనస్ అయ్యాయా?**

నరేందర్ రెడ్డి విద్యా రంగంలో చేసిన సేవలు ప్రశంసనీయమైనవే. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలన్న లక్ష్యంతో ఆయన స్థాపించిన ఆల్ఫోర్స్ విద్యాసంస్థలు ప్రజల్లో విశ్వాసం పొందాయి. విద్యా, ఆరోగ్య రంగాల్లో సేవలతో గుర్తింపు తెచ్చుకున్న ఆయనకు రాజకీయంగా కూడా అదే స్థాయిలో గుర్తింపు వస్తుందనే అభిప్రాయం కలిగి ఉన్నవారు ఎంతోమంది ఉన్నా, పార్టీ మాత్రం ఆయన సేవలపై పెద్దగా స్పందించకపోవడం అర్థం కావడంలేదు.

**అధిష్టానం వ్యూహమే కీలకం**

తెలంగాణలో ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజలలో విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలంటే నాయకత్వ వ్యవస్థలో సమతుల్యత అవసరం. సీనియర్ నేతల అభిప్రాయాలు, శ్రమను గౌరవించకుండా కొత్తవారికి పదవులు ఇవ్వడం వల్ల పార్టీ అంతర్గతంగా కల్లోలం రేకెత్తే అవకాశముంది. ఇది అధిష్టానానికి తెలిసిన వాస్తవమే అయినా, కొంతమంది దూకుడు నేతలను ప్రోత్సహించడంలోనే ఎక్కువ ఆసక్తి చూపుతోంది.అయితే నరేందర్ రెడ్డి వర్గీయుల అభిప్రాయం ప్రకారం, ఆయన సేవలను అధిష్టానం గుర్తించి, త్వరలోనే పార్టీకి అవసరమైన బాధ్యతలు అప్పగించే అవకాశం ఉందని భావిస్తున్నారు. ముఖ్యంగా విద్యా రంగంతో ఆయనకు ఉన్న అనుబంధం, సామాజిక గుర్తింపు పార్టీకి భవిష్యత్తులో ఉపయోగపడవచ్చని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఒక్కో నియోజకవర్గంలో కనీసం పది ఏళ్ళుగా కాంగ్రెస్ కోసం పనిచేస్తున్న నేతలు ఉండగా, వారి కృషిని పక్కన పెట్టి కొత్తవారిని ముందుకు తేవడం రాజకీయంగా నమ్మకం కోల్పోయే పరిస్థితికి దారి తీస్తుందన్నది వాస్తవం. పార్టీకి లోపలే ఎదుగుతున్న అసంతృప్తిని అదుపులో పెట్టేందుకు కూడా అధిష్టానం జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది.

**వేదికపై మద్దతు - అధిష్టానానికి మాత్రం కనిపించదా?**

నరేందర్ రెడ్డి పలు పార్టీల కార్యక్రమాల్లో, సమావేశాల్లో భాగస్వామ్యం అవుతూ, ప్రాధాన్యత కలిగిన నేతలతో కలిసి దర్శనమిస్తుంటారు. సభల్లో మాట్లాడే పదాలు, ప్రజలతో కలవడంలో చూపే సానుభూతి, కార్యకర్తలతో మమేకం,ఇవన్నీ ఆయన రాజకీయ ప్రస్థానానికి బలం కలిగించేవే.అయితే ఢిల్లీ అధిష్టానం మాత్రం ఈ వ్యవస్థాపిత సామాజిక అంకితభావాన్ని రాజకీయంగా లెక్కలోకి తీసుకొంటుందా అనే ప్రశ్న పార్టీ లోపలే విస్తృతంగా చర్చకు వస్తోంది. కొంతమంది నాయకుల మాటల్లో చెప్పాలంటే, "మాటలకంటే మానిఫెస్టోల్లో, ప్రజల్లో మార్పు తీసుకురావడమే నాయకత్వం గుర్తింపు. అది చేస్తున్నా గుర్తించకపోతే నిరాశ తప్పదు."

**జాతీయ స్థాయిలో గుర్తింపు - ప్రాంతీయ స్థాయిలో నిర్లక్ష్యం?**

ఇటీవల డా. వి. నరేందర్ రెడ్డి జాతీయ కాంగ్రెస్ నేతలతో సంపర్కం పెంచుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం. ప్రత్యేకించి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఇతర సీనియర్ నాయకులతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్నారు. కానీ తెలంగాణ రాష్ట్రస్థాయిలో మాత్రం ఆయనకు కనీసం ఒక కార్యకారిణి పదవీ దక్కకపోవడం అతికూడా రాజకీయ అసమతుల్యతగా కొందరు అభివర్ణిస్తున్నారు. ఒకవేళ ఢిల్లీ గుర్తించి రాష్ట్రం పట్టించుకోకపోతే, అది రాష్ట్ర నేతల తత్వాన్ని బట్టే తెలుస్తుంది. ఇది కేవలం నరేందర్ రెడ్డి పరిస్థితి మాత్రమే కాదు,పార్టీకి సమగ్రంగా ఎదురవుతున్న కడుపు సమస్య.

**తరం మార్పు మాయ - కానీ తాత్వికంగా మార్పు ఉందా?**

తాజా రాజకీయ పరిస్థితుల్లో "యువతకు అవకాశాలు" అనే నినాదం రోజూ వినిపిస్తున్నా, ఆ అవకాశాలు ఎంతమందికి నిజంగా దక్కుతున్నాయి అన్నది అసలు ప్రశ్న. నరేందర్ రెడ్డి వయస్సు కంటే విశ్లేషణాత్మకత, సమర్పణ, ప్రజలతో అనుబంధం మీద ఆధారపడి ఆయన నాయకత్వాన్ని చూసిన పార్టీ, అతనికి అవకాశం ఇవ్వడంలో వెనుకడుగు వేస్తోంది.ఇలాంటి సందర్భాల్లో నాయకత్వం అనేది పదవులతో కాకుండా, తత్త్వవేత్తలుగా ఎదగగల గుణాలను గుర్తించడంలోనే ఉన్నది. పార్టీలో ఇటువంటి దృష్టికోణం లేకపోవడం వల్లే, చాలామంది నిబద్ధతగల నాయకులు అంధకారంలో మిగిలిపోతున్నారు.

**తెరపైన ప్రశాంతత .. తెరవెనక ఉద్విగ్నత**

నరేందర్ రెడ్డి మౌనంగా కనిపించవచ్చు. కానీ ఆ మౌనం వెనుక అసహనం ఉంది. పదవి ఆశతో కాదు, పార్టీ పట్ల తన నమ్మకాన్ని గుర్తించలేదన్న బాధతో. ఆయన వర్గం నుంచి వస్తున్న సంకేతాలు కూడా ఇదే చెబుతున్నాయి. ఆయనకు ఎదురుగా పార్టీకి దన్నుగా నిలిచే సామాజిక వర్గాలు ఉన్నాయన్న విషయాన్ని గుర్తించకపోవడం, పార్టీలో వ్యూహాత్మక లోపంగా అభివర్ణించవచ్చు.

**తీర్పు త్వరలోనే.. కానీ దాని ప్రభావం దీర్ఘకాలికం**

డా. వి. నరేందర్ రెడ్డికి అవకాశం దక్కుతుందా లేదా అనేది త్వరలో తేలొచ్చు. కానీ ఆయనకు అవకాశాన్ని ఇవ్వడం, లేదా ఇవ్వకపోవడం రెండు నిర్ణయాలూ కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తును ప్రభావితం చేయగలవి. ఒకవేళ ఆయనను ప్రోత్సహిస్తే, సామాజిక సేవల నుంచి రాజకీయ మార్గంలో మారిన నేతలకు ఒక ఆదర్శంగా నిలుస్తారు. లేకపోతే, పార్టీకి అంకితంగా పని చేసే అనేక మంది మధ్య "వారెవరు, మనెవరు?" అన్న ప్రశ్న మిగిలిపోతుంది.

### తుది నిర్ణయం ఢిల్లీ ఆధిష్టానానిదే

తెరపైకి వచ్చే నాయకులు, మీడియా దృష్టిలో కనిపించే నేతల కన్నా నిశ్శబ్దంగా పనిచేస్తున్నవారికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన సమయం ఇదే. నరేందర్ రెడ్డి లాంటి నేతలకు పదవులు ఇవ్వాలంటే, అది పార్టీకి లాభమో, నష్టమో గట్టిగా పరిశీలించాల్సిన విషయం. కాంగ్రెస్ అధిష్టానం ఇకపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నదే రాజకీయంగా ఆసక్తికరంగా మారింది.

---

# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలి

## బయ్యారంలో కార్మిక సంఘాల సమ్మె

**బయ్యారం జులై 9 ప్రజా జ్యోతిః**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం:...దేశవ్యాప్త కార్మిక సంఘాల సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం బయ్యారం మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ నుండి మెయిన్ రోడ్డు వరకు కార్మికుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించడం నిర్వహించారు. అనంతరం మెయిన్ రోడ్డుపై కార్మికుల నిరసన కార్యక్రమం చేపట్టి కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని నినాదించడం జరిగింది అనంతరం ఈ కార్యక్రమం ఉద్దేశించి కార్మిక సంఘ నాయకులు టియుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లా కంటి సూర్యం, సిఐటియు జిల్లా నాయకులు వల్లాల వెంకన్న, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు సారిక శ్రీను, ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు ఏపూరి వీరభద్రం, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఎస్.కె మదర్ ల్లి మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోట్స్ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు స్కీం వర్కర్లకు కనీస వేతనం 26,000 చెల్లించాలని వారిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు ఉపాధిని అవుట్సోర్సింగ్ చేయడం స్థిర-కర ఉపాధిని తీసుకురావడం ఆమోదైర్యం కాదని అన్ని రకాల కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలని అన్నారు, ఈపీఎఫ్ పెన్షన్ కనీసం 9000 రూపాయలు చెల్లించాలని వ్యవసాయ కార్మికులతో సహా అన్ని వర్గాల కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు స్కీం వర్కర్లకు మోటర్ కార్మికులకు నిర్మాణ కార్మికులకు వైద్య సహాయం క్రమబద్ధమైన ఆదాయం పెన్షన్ ఉండేలా చూడాలని అన్నారు. ఒక కార్మిక సంఘం ఏర్పాటు చేసుకోవాలని లేబర్ కమిషన్ ముందు దరఖాస్తు సమర్పించిన 45 రోజుల్లోపు ట్రేడ్ యూనియన్ నమోదు చేసుకోవాలి ,అలానే సమ్మె కార్మికుల హక్కు అని ప్రకటించిన ఐఎల్ఓ కన్వెన్షన్ లను కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని డిమాండ్ చేశారు. ద్రవ్యాలుభాన్ని నియంత్రించాలని ఆహార పదార్థాలు మందులు వ్యవసాయ పరికరాలు మొదలైన వాటిపై వస్తు సేవల పన్నులు మినహాయించాలని అన్నారు. వంటగ్యాస్ పెట్రోలియం ఉత్పత్తులపై కేంద్ర ఎక్సైజ్ సుంఖాన్ని తగ్గించాలని, ప్రజా పంపిణీ వ్యవస్థను సారత్రిక చేయడం ద్వారా ఆహార భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.